క్లుప్తంగా

బస్‌షెల్టర్ నిర్మించాలి

మాగనూర్: ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు హైదరాబాద్– రాయిచూర్ ప్రధాన రహదారిపై బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి రోజు వందలాది మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. బస్‌షెల్టర్లను ఏర్పాటుచేస్తే షెల్టర్ల వద్ద ప్రయాణికులు నిలిచి ఉండేందుకు అవకాశం ఉంటుంది. షెల్టర్ లేని కారణంగా రోడ్లపై నిలిచి ఉంటున్నారు. ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డు ఎప్పుడు బిజీగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళలలో వాహనాల రద్దీ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈ ప్రాంతంలో బస్‌షెల్టర్ ఏర్పాటుచేస్తే ఎంతో సౌకర్యవంతంగా ఉండనుంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఊట్కూరు: మండలంలోని వివేకానంద చౌరస్తాలో ఆదివారం మున్నూరు కాపు కులసంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు బండి శివరాంరెడ్డి, విజయ్ కుమార్, హన్మంతురెడ్డి ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాగనూర్: పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పార్లమెంటరీ ఇన్‌చార్జి వంశీచందర్‌రెడ్డి ఆదివారం మక్తల్‌కు విచ్చేసిన సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధులు ఇర్వహించిన వారందరికీ మానటరి బెనిఫిట్స్ ఉద్యోగంలో జాయిన్ సర్వీస్‌కాలం వర్తింపజేసే విధంగా సంబంధిత ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. వీటితోపాటు మరి కొన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జితేందర్‌రెడ్డి దంపతులకు సన్మానం



స్టేషన్ మహబూబ్‌నగర్: అయోధ్యలో సోమవారం బాలరాముడి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వెళ్తున్న మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, రాజేశ్వరి దంపతులను పాలమూరు రెడ్డిసేవా సమితి సభ్యులు హైదరాబాద్‌లో ఆదివారం అభినందించి, సన్మానించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి నలమద్ది సురేందర్‌రెడ్డి, కార్యదర్శి టి.పరమేశ్వర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లురవిని కలిసిన నాయకులు



స్టేషన్ మహబూబ్‌నగర్: ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమితులమైన మల్లురవిని హైదరాబాద్‌లో ఆదివారం జిల్లా కాంగ్రెస్ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. ఆయన మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

నవాబుపేట: మల్లురవిని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బంగ్లారవి, నాయకులు ఖాజా, మల్లేశ్ యాదవ్, కృష్ణ, రమేష్ యాదవ్ ఉన్నారు.

చరిత్రను మలుపుతిప్పిన ఘనత లెనిన్‌దే

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన ఘనత లెనిన్‌దేనని సీపీఎం సీనియర్ నాయకులు కిల్లెగోపాల్ అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో లెనిన్ వర్ధంతి నిర్వహించారు. నాయకులు రామ్‌రెడ్డి, నల్లవెల్లి కురుమూర్తి, పద్మ, రాజ్‌కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన జీపీ భవనాల నిర్మాణం

- రూ. 3.40 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు
- 15 జీపీ భవనాలు మంజూరు
- నిర్మాణ దశలో పది భవనాలు
- ప్రారంభానికి నోచుకోని భవనాలు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్యాతన్‌పల్లి భవనం



కందెన్‌పల్లిలో నిర్మాణ దశలో పంచాయతీ భవనం (ఫైల్)

దామరగిద్ద: గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి గతేడాది నిధులు మంజూరు కావడంతో అన్ని సదుపాయాలతో కూడిన నూతన పంచాయతీ నిర్మాణం పనులను ప్రారంభించారు. నర్సాపూర్, క్యాతన్‌పల్లి, ఉల్లిగుండం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మండలంలో మొత్తం 30పంచాయతీలు ఉండగా వీటిలో ఇప్పటి వరకు మద్దెల్‌బీడ్, దామరగిద్ద, కానుకుర్తి, విఠలపూర్, అన్నాసాగర్ తదితర గ్రామాల్లో గతంలో నూతన భవనాలు నిర్మించారు. ఇక మిగిలిన దాదాపు 15గ్రామ పంచాయతీలకు గతేడాది కొత్త భవనాలు మంజూరు చేశారు. వాటిలో ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 20 లక్షలతో గదుల నిర్మాణం, మీటింగ్ హాల్, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చాంబర్, రికార్డుగది, స్టోర్‌రూం, మరుగుదొడ్లు తదితర అన్ని సదుపాయాలతో భవనాలు నిర్మాణం చేపట్టేలా నిధులు మంజురయ్యాయి. మంజూరైనా 15జీపీల్లో ఆశన్‌పల్లి, గడిమున్కపల్లి, కంసాన్‌పల్లి, క్యాతన్‌పల్లి, నర్సాపూర్, ఉద్మల్‌గిద్ద, వత్తుగుండ్ల, కందెన్‌పల్లి, లోకూర్తి, మొగుల్‌మడ్క, సజనాపూర్, ఉల్లిగుండం, లింగారెడ్డిపల్లి, సుద్దబండ తాండ, దామరగిద్ద తాండ, గ్రామ పంచాయతీ భవనాలు ఉన్నాయి.

రెండు జీపీ భవనాల పనులు ప్రారంభించలే..

మండలంలోని వత్తుగుండ్ల తాండ, సజనాపూర్ గ్రామాలకు మంజూరైనా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం పనులనే నేటికి ప్రారంభించలేదు. ఒకే సమయంలో మంజూరైనా భవనాలను ఉల్లిగుండం, నర్సాపూర్, క్యాతన్‌పల్లి గ్రామాల్లో పనులు పూర్తికాగా రెండు గ్రామాల్లో పనులు ప్రారంభించక పోవడంపై అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని ప్రజలు వాపోతున్నారు.

వివిధ దశల్లో 12 భవనాలు

కందెన్‌పల్లి, అన్నాసాగర్, గడిమున్కన్‌పల్లి, సుద్దబండతాండ, లింగారెడ్డిపల్లి, వత్తుగుండ్ల తదిత ర గ్రామాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇటీవల ఎల్సన్‌పల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పనులు ప్రారంభించారు.

నిర్మాణ దశలో పంచాయతీ భవనాలు



పంచాయతీ భవనాలకు ఈజీఎస్ నిధులతో కొత్త భవననిర్మాణానికి గతేడాది నిధులు మంజూరు చేశారు. ఒక్కో పంచాయతీకి రూ. 20లక్షల చొప్పున మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేశారు. 3 జీపీ భవన నిర్మాణాలు పూర్తి కాగా మరో 10భవనాల నిర్మాణ పనులు వివిధ దశలో కొనసాగుతున్నాయి. మరో రెండు భవన పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

-నర్సింగ్ రావు, పీఆర్ ఏఈ, దామరగిద్ద

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మరికల్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన 1980–81బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం సూర్యచంద్ర పంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యా, బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు సుందరయ్యశర్మ, రామలింగం, సత్యానారయణను ఘనంగా సన్మానించారు. అనంతరం తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీ స్థానం గెలుపొందడం ఖాయం



ఆత్మకూర్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని పార్లమెంట్ హస్తగతం కావడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మక్తల్ పట్టణంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి మండలం నుంచి శ్రేణులు వేలాదిగా తరలివెళ్లారు. బీజేపీ, బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం ఖాయమని, కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యమని దేశప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, రహ్మతుల్లా, తులసిరాజ్, పరమేష్, శ్రీను, శ్రీనివాస్, సాయిరాఘవ, చాయపత్త జావేద్, గంగ, అజ్మతుల్లా, మస్తాన్, దస్తగిరి, పాండురంగ, అబ్దుల్లా ఉన్నారు.

కొనసాగుతున్న శ్రీరాముడి ఉత్సవాలు

ధన్వాడ: మండలంలోని మందిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రాముడి ఆలయ ప్రారంభోత్సవానికి రెండోరోజూ వైభవంగా కొనసాగింది. ఆదివారం ఉదయం ప్రాతకాల పూజ, యంత్ర సంస్కారంతో పాటు సామూహిక హోమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పూరవిధుల గుండా ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలుచేసి మొక్కులు తీర్చుకున్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

ముగిసిన పద్యనాటకోత్సవాలు



నాటకంలోని ఓ సన్నివేశం

స్టేషన్ మహబూబ్‌నగర్: శ్రీపాలమూరు ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో జరుగుతున్న పద్యనాటకోత్సవాలు ఆదివారం ముగిశాయి. శ్రీకృష్ణతులాభారం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో శ్రీపాలమూరు ఆర్ట్ థియేటర్స్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ పాల్గొన్నారు.

రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి



నియామక పత్రం అందజేస్తున్న మల్లెపోగు శ్రీనివాస్

మహబూబ్‌నగర్ రూరల్: రాజకీయాల్లో అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. దళితుల్లో 56 ఉప కులాలతో సహా ప్రతి కుటుంబానికి దళితబంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలకు న్యాయం చేస్తారనే నమ్మకం తమకుందని అన్నారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు. అధ్యక్షుడిగా వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాదయ్య, ఉపాధ్యక్షుడిగా కొత్త మాధవ్, ప్రధాన కార్యదర్శిగా రావుల కృష్ణ, కార్యదర్శిగా శ్రీను, ప్రచార కార్యదర్శిగా సీహెచ్ రాజు, సంయుక్త కార్యదర్శిగా రఘుతో పాటు కార్యవర్గ సభ్యుడిగా జై.హన్మంతులను ఎన్నుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య, ప్రధాన కార్యదర్శి అంజన్న, నాయకులు చెన్నయ్య, వెంకట్, బాలకృష్ణయ్య, రాము పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రమాదం

- ప్రధాన రోడ్లపై కల్వర్టులు, సూచికబోర్డులు కరువు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం
- పట్టించుకోని అధికారులు



వడ్వాట్ వెళ్లుదారిలో కల్వర్టు వద్ద లేని సూచిక బోర్డులు (ఫైల్)

మాగనూర్: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా అధికారుల అలసత్వంతో అవి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మండలంలోని ప్రధాన రోడ్లపై కల్వర్టులు, వంతెనలు నిర్మించక పోవడం ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.

వాహనాదారుల ఇబ్బందులు..

మండలంలోని 18గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి, ఇతర ప్రాంతాలకు చేరుకోవాలంటే తప్పనిసరిగా మండల కేంద్రం మీదుగా వెళ్లాలి. మాగనూర్ నుంచి ఉజ్జెల్లికి చేరుకోవాలంటే 12కిలో మీటర్లు ప్రయాణం చేయాలి. మరోవైపు మాగనూర్ నుంచి మందిపల్లి వరకు 17కిలో మీటర్లు ప్రయాణం చేయాలి. ఈ రోడ్లు ప్రాణసంకటంగా మారాయి. గతంలో కురిసిన భారీవర్షాలకు పురాతన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ వంతెనలపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ప్రస్తుతానికి మొరం వేసుకొని రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇక్కడ కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి.

మందిపల్లి రోడ్డులో..

మండల కేంద్రం నుంచి మందిపల్లి రోడ్డుపై ఉన్న కల్వర్టుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఈ రోడ్డు గుండా దాదాపు మాగనూర్ మండలంలోని 10గ్రామాలతోపాటు కృష్ణా మండలంలోని పలు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తోందోనని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులకు విన్నవించినా.. ఎలాంటి ఫలితం లేదని ఆయా గ్రామాల యువకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టులు మంజూరు చేసి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి..



మండల కేంద్రం నుంచి నెరడగం, ఉజ్జెల్లి, మందిపల్లి ప్రధాన రోడ్లపై కల్వర్టులు, వంతెన మొత్తం శిథిలావస్థకు చేరుకున్నాయి.ముఖ్యంగా వర్కూర్ నుంచి నెరడగం వెళ్లే రహదారిలో కల్వర్టులపై రంధ్రాలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. వీటితోపాటు వడ్వట్ రహదారిపై కల్వర్టు ప్రమాదకరంగా మారింది. నిధులు మంజూరుచేసి నూతన వంతెనల నిర్మాణం చేపట్టాలి.

- బసంత్‌రెడ్డి, గ్రామస్తుడు వడ్వాట్

వంతెనలు నిర్మాణం ప్రారంభిస్తాం..



మాగనూర్ మండలానికి మూడు ప్రధాన రహదారులకు సంబంధించి వంతెనలు, సూచిక బోర్డులు, రహదారుల మరమ్మతులకు ఇప్పటికే నిధుల మంజూరుకు నివేదికలు పంపించాం. త్వరలోనే పనులు ప్రారంభించి వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.

- విలోక్, పంచాయతీరాజ్ ఏఈ

ఊరువాడ రామమయం



నర్వలో ఆలయం శుభ్రం చేస్తున్న యువకులు



ఊట్కూరులో

నర్వ: శ్రీరామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాలను నిర్వాహకులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణ మొత్తం శుభ్రంచేసి ఆలయాలను వివిధ అలంకరణలతో ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 5గంటల నుంచి ఆలయాల్లో పంచామృతాభిషేకం, ఉదయం 9గంటలకు శ్రీసీతారాములు పూజ కార్యాక్రమాలతో పాటు గ్రామాల పురవీధుల గుండా శోభయాత్ర కార్యక్రమాలుంటాయన్నారు.

దామరగిద్ద: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని హన్‌మాన్, శివాలయాలు, తదితర దేవాలయాలను సోమవారం నిర్వహించే అయోధ్య ఉత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఆలయాలకు లైట్లతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని ఆలయాలను సోమవారం శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గ్రామస్తులు ఆదివారం స్వామివారి ఆలయాలను శుద్ధి చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ప్రతి ఇంట్లో పూజలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అమర్‌కుమార్ దీక్షిత్, తాయప్ప, శక్తిసింగ్, నాగేష్ పాల్గొన్నారు.

మరికల్: అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాన సందర్భంగా ఆదివారం విశ్వహిందు, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆలయాలను శుభ్రం చేశారు. అలాగే ఇంటింటికి రాముడు కాషాయ జెండాలను ఇస్తు, ఇంటి గొడలపై జైశ్రీరామ్ స్టికర్లు అతికిస్తున్నారు. ప్రధాన రహదారులు కాషాయ జెండాలతో కళకళలాడుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఊట్కూరు: మండలంలోని విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో గ్రామపురవీధుల్లో శ్రీరామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక భరత్‌నగర్, బస్టాండ్, దేవినగర్, శివాజీనగర్ తదితర ప్రాంతాలలో రామసంకీర్తనలు నిర్వహించారు. ఎంపీటీసీ హన్మంతు, వీహెచ్‌పీ నాయకులు భీంరాజు, వెంకట్ నారాయణ, నర్సింగప్ప, నర్సింహ పాల్గొన్నారు.



దామరగిద్దలో ఆలయం శుద్ధిచేస్తున్న స్థానికులు



కృష్ణాలో.

గురుకుల ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: గురుకుల ఉపాధ్యాయుల పై వెంటనే సస్పెన్షన్, టెర్మినేషన్ ఎత్తివేయాలని టీఎస్‌యూటీఎఫ్ అనుబంధ సంస్థ టిమ్‌రీస్ వింగ్ అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, మహేష్‌లు పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో పేద వర్గాలు చదువుకునే అన్ని గురుకులాల్లో సమస్యలు ఒకే విధంగా ఉన్నాయని, అందుకే గురుకులాలన్నింటిని ఒకే గొడుగు కిందకు తీసురావాలని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్, టీమిరీస్ వింగ్‌నాయకులు శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి జావెద్, పద్మ, శంకర్, రాజేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లతో ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకరయ్య తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకరయ్యలు ఆదివారం ఆవిష్కరించారు. ఈమేరకు బీసీటీఏ నాయకులు ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు. బీసీ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, బీసీలకు క్రిమిలేయర్ విధానం తొలగించాలని, బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపటాలని, డీఎస్సీ వెంటనే వేయాలని, పాఠశాలల్లో వసతులు కల్పించాలని విన్నవించారు. బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, కోషాధికారి రమేష్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, రాములు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, గురుప్రసాద్ పాల్గొన్నారు.

శ్రామికుల రాజ్యం కోసం పోరాటం



లెనిన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

అమరచింత: పెట్టుబడిదారుల పాలన నుంచి పేదల ప్రజలు కోరుకున్న రాజ్యంతోపాటు శ్రామికుల హక్కుల కోసం పోరాటిన మహాయోధుడు లెనిన్ అని మున్సిపల్ వైస్ చైర్మన్, సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి అన్నారు. లెనిన్ శత వర్ధంతిని పురస్కరంచుకుని ఆదివారం పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారల్‌మార్క్స్ రచించిన పెట్టుబడి గ్రంథాన్ని అన్ని భాషాల్లో ప్రింటింగ్ చేయించి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా చరిత్రలో లెనిన్ మిగిలిపోయారన్నారు. 1917లో రష్యాలో విప్లవం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. నిరంతరం పేదలు, శ్రామికుల బాగోగుల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, ఆర్ఎస్.రమేష్, కాకి శ్రీనివాసులు, మల్లేష్, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

మహబూబ్‌నగర్ న్యూటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చిన్నదర్పల్లిలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘాన్ని ఎన్నుకున్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా సున్నల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా టి.గోవిందు, ప్రధానకార్యదర్శిగా కావలి బాల్‌రాజ్, డైరెక్టర్లుగా టి.లక్ష్మమ్మ, కె.రామలక్ష్మి, బాలకృష్ణ, తిరుపతయ్య, గణేశ్, సత్యమూర్తిలను ఎన్నుకున్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు అందేలా పని చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సున్నల యాదగిరి పేర్కొన్నారు.